
# కళింగ పట్నం కాల చక్రం

కన్నబాబు




అది పద్దెనిమిది వందల యాభై ఆరో సంవత్సరం. అవి చైత్ర, వైశాఖ మాసాలు కరువు కాటకాలు గాని మరి ఏ ఇతర ఉపద్రవాలు గాని లేకపోవటంవల్ల పంటలు బాగా పండాయి. ప్రజలు, వర్తకులు కూడా చాలా ఆనందంగానూ, దర్జాగానూ ఉన్న సంక్రాంతి రోజులవి.

శ్రీకాకుళం నుంచి కళింగపట్నం పోయేదారి ఆ రోజు ఉదయం నుంచి కూడా ఎడతెరిపి లేక నమ్మలేనంత సందడిగా ఉన్నది. కాలినడక కనపట్టం లేదు. అవన్నీ ఎద్దుల బండ్లే. కొన్ని కొన్ని బళ్ళను పోతులుకూడా లాగుతున్నాయి. గొడ్లూ వాటిని తోలే బండివాళ్ళుకూడా చూట్టానికి దర్జాగను, పుష్టిగానూ ఉన్నారు. శారీరకంగాను, మానసికంగానూకూడా సంతృప్తి. విందుదనాలతో కూడుకున్న హుందాతనం వీళ్లలో గోచరిస్తున్నది. బరువుగా, విందుగా ఉన్న ఆ బళ్ళు గోతులు రాళ్ళమయంగా ఉన్న రోడ్డంట పోతూ ఉంటే. ఆనాటి లేతఎండలో వెనకాలగా ఎగుర్తూ ఉన్న ధూళి దూరం నుండి ఎర్రటి జలపాతం పొగలాగా ఉన్నది. కాని ఎండ ముదురుతున్నకొద్దీ- బళ్ళవేగం అధికమవుతున్న కొద్దీ ధూళి దట్టంగా ఆకాశాన్ని అలుముకుంటూ కొన్ని వందల ఏనుగులు పొగరెక్కి పరిగెత్తుతున్న ఏ ఆఫ్రికన్ అడవుల్లాగో తయారైంది ఆ దృశ్యం. సుమారు ఐదు వందల బళ్ళు ఆదిశలో సముద్రపు దిశగా పోతున్నాయి ఒక్కొక్క బండిలో సుమారు 820 పౌనులు బరువుగల ధాన్యరాసు లున్నాయి. ఒక్కొక్క బండిని రెండేసి జతల గొడ్లు లాగుతున్నాయి. బళ్ళు బలంగా వున్నా ధాన్యంపొదుపు బాగులేకపోవటం వల్ల ప్రతి బండినుంచి ధాన్యం ధారలుగా దారిపొడుగునా కారిపోతున్నది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న బంజర్లకు తేడా లేదు. కాబట్టే హుషారెక్కువైన రైతు బళ్ళను తప్పించి ముందుకు పోవటానికి దారిని వదలి బండిని పరిగెత్తిస్తున్నాడు సందాలుగా హుందాగా. మెడలో గంటలు మోగుతుండగా దౌడులు తీస్తున్నాయి గొడ్లు. "డుర్ర్" హేహే వంటి వినాదాలు జోరుగా ఉన్నాయి. మధ్య మధ్య పిల్లరైతుగాళ్ళు రాగాలాపనం కూడా చేస్తున్నారు.

వెనకాలగా నలుగురు బోయీలు ఒక పల్లకి మోసుకు అదే దిశలో పోతున్నారు. మరో నలుగురు సహాయకులు వారితో పాటు దౌడు తీస్తున్నారు. అందరూ సవారిపాట పాడుకుంటూ. పల్లకిలో కూర్చున్నది ఒక తెల్లదొర. పాలవంటి అతని తెల్లటి దుస్తులు రోడ్డు దుమ్ముకు ఎర్రగా మారిపోతున్నాయి. పల్లకిని ఆపమన్నాడు దొర. దొర బైటకి వచ్చాడు. కాని వెంటనే పల్లకిలోకి పోయి "పద" మన్నాడు. కారణం? వెనకాలగా ఇంకా ఎన్నో అసంఖ్యాకంగా బళ్ళు వస్తున్నాయి. బోయీలు రోడ్డు దిగి బళ్ళను తప్పించి దౌడులు తీయసాగారు. సుమారు పదకొండు గంటల వేళకు పల్లకి రేవుచేరింది. అక్కడి కోలాహలానికి విస్తుపోయాడు దొర. రాసులు రాసులుగా పడి ఉన్నది ధాన్యం. అటువంటిరాసులు కొన్నివందలున్నాయి. దొర రేవు చేరుతూ ఉండగా అటు ఉత్తర దిశనుండి మరో నాలుగైదు వందల ధాన్యపు బళ్ళు ఎదురయ్యాయి. సుమారు ఎనిమిది వందల (800) బళ్ళ వరకు అక్కడకు అదివరకే చేరి ధాన్యం దింపుకు ఎదురు చూస్తున్నాయి. ఎటుచూసినా బళ్ళే. ఎటుచూసినా ధాన్యపురాసులే. ఎటుచూసినా పశువుల గుంపులే. ఆశ్చర్యం ఏమిటంటే కనుచూపు మేరలో ఎటూకూడా ఒక్క చెట్టుగాని, పచ్చగడ్డి వాసన గాని కనపట్టంలేదు. ఎత్తుపల్లాలుగాఉన్న ఇసుకదిబ్బలు, గుట్టలు, ఎర్రగాను బోడిగాను ఇవేతప్ప పచ్చదనం అంటూ ఏ కోశాన్నా కనపడటంలేదు దొర సముద్రంవైపు చూశాడు పదకొండు దేశీయ నౌకలు, ఐదు యూరోపియన్ నౌకలు కనబడ్డాయి. అన్నీ సరుకులు తీసుకొని పోయే నౌకలే. దొర ధాన్యపురాసుల వంకా, తాను

వచ్చిన దారివంకా, నలువంకలా చూచాడు. చిన్న నవ్వు మెలిబుచ్చాడు. ఆ నవ్వులో ఆనందం, అసంతృప్తి కూడా గోచరించాయి. చేతులో ఉన్న తోలుసంచిలోనుంచి కాగితం ఒకటి తీసి దీర్ఘంగా చూచాడు. 1854 - 55 అంటె గత సంవత్సరంలో ఆ రేవు పట్నం నుంచి రూ 1, 64, 001, లు విలువగల వస్త్రపులు, కేవలం ధాన్యమే అనుకోవచ్చు. భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు యూరప్ దేశాలకు ఎగుమతి అయినట్టు రాసి ఉంది. అంతకుముందు సంవత్సరంలో నాలుగున్నర లక్షల రూపాయలు విలువగల సరుకు 1852 - 53 లో దాదాపు ఆరు లక్షల రూపాయల సరుకు ఎగుమతి అయింది. రానురాను ఎగుమతి తగిపోవటానికి బాధపడ్డాడు దొర ఎగుమతులు తగ్గటంతోపాటు దిగుమతులు ఎక్కువ కానాగాయి. 1852 - 53 లో ఆరువేల రూపాయల విలువగల సరుకు దిగుమతియింది అక్కడ. ఆ మరుసటి సంవత్సరం పదివేల ఏడు వందలు, గత సంవత్సరంలో పదికొండు వేలు దాటింది. వాణిజ్యానికి ఇది ఆరోగ్య సూచకం కాదు. అందుకు విచారించాడు దొర. అన్నిటి కన్న ముఖ్యవిచార కారణం ఎనికిమాలిపడివున్న బంజరుభూము. శ్రీకాకుళం దగ్గర ఉన్న నాగావళి నది చూచాడు దొరదారిలో. పొంగుతూ పొరుతూ పారుతున్న నాగావళిని చూచి ఉప్పొంగిపోయాడు. ఇరువైపులా పచ్చని ప్రకృతి సౌందర్యం అతన్ని ఆకర్షించాయి. అంత దగ్గర్లోనే ఈ ప్రదేశం పొత్తి లేని ప్రాంతంగా మారిపోయింది. మరో కంలా కనపడింది అతనికి. నాగావళి దగ్గర్లోనే ఉన్న కళింగపట్నం నదులకు ఆనకట్టలు కట్టి కాలవల ద్వారా నీటిని ఈ బంజరు ప్రాంతాలకు పంపిస్తే ఎంత బాగుండుననుకున్నాడు. ప్రదేశం పంట పొలాలుగా మారడమే కాకుండా సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడేదిగదా అని అనుకున్నాడు.



జోగ్ జలపాతం ఫోటో: కలి. డి. పుష్పం.

ఇంక రేవు దగ్గర సరుకు విల్వ చెయ్యటానికి తగిన సదుపాయాలు ఏ మాత్రమూ లేవు. వర్షంగాని వస్తే ధాన్యం యావత్తు తడిసి పోవల్సిందే. ఒక చిన్న తడికల పంచ వంటిది మాత్రం ఒకటి ఉన్నది అక్కడ. ఈ యావత్తు ఎగుమతి దిగుమతుల వ్యవహారం నడిపించటానికి ఒక గుమాస్తా, ఇద్దరు బంట్రోతులు మాత్రమే ఉన్నారట. గుమాస్తాకు రూ 14 లు, బంట్రోతులకు చెరి రెండు రూపాయలు నెల జీతాలు. సరుకు రేవుకు చేరవెయ్యటంలో కవ పెద్ద ఉత్సాహం. అది రేవు చేరాక శూన్యమయింది. బండిలో ఉన్న ధాన్యాల్ని పనివాళ్ళు బుట్టలతోనూ, చాటలతోనూ తీసి నేలపైకి వేస్తున్నారుట. ఎడ్లను విప్పేసి బండి మొత్తాలు ఎత్తి ధాన్యాన్ని జారవేసి ఐదు నిమిషాలలో చెయ్యవల్సిన పనిని గంటల లెక్కలలో చేస్తున్నారు. పనివాళ్లు లెక్కలేనంత మంది ఉన్నప్పటికి వాళ్ళలో చురుకుదనంగాని, తొందరగాని ఏ మాత్రం కనపడదు. తమలో తాము నవ్వుకుంటూ హాస్యాలు ఆడుకుంటూ సమయం విలువ తెలియకుండా వృధా కాలయాపనం చేస్తున్నారు. స్టీమరు కెప్టెను పసిగి కేకలేస్తే పని తిరిగి ప్రారంభం అయ్యేది. బస్తాలోకి ధాన్యాన్ని ఎక్కించేవాళ్లు ఒకరు వాటిని కుట్టేవాళ్ళు మరొకరూ కుట్లు సరిగలేక పడవల్లోకి వెళ్ళే లోపుగానే ధాన్యం రేవులోనూ నీళ్ళల్లోనూ దారివరకు కారిపోయేది. కొందరు పనివాళ్లు తమ బురద కాళ్లను ధాన్యంతోనే తుడిచి అదే ధాన్యాన్ని బస్తాల్లోకి ఎక్కించటం చూచిన దొర ప్రాణం చివుక్కుమన్నది. దీని కతను అంతగా బాధ పడలేదుగాని జరుగుతున్న నష్టానికి, కాల యాపనకు బాధపడ్డాడు. అంతకంటె హెచ్చుగా ప్రభుత్వపు నిర్లక్ష్యానికి ఈ వ్యాపారాభివృద్ధికి ఏ విధమైన ప్రోత్సాహము ఇవ్వనందుకు. అందు మూలంగా అక్కడి ప్రజలు జారవిడుచుకుంటున్న అధిక లాభాలకు అతను బాధపడ్డాడు.

ఎంత తక్కువ లెక్కల్లో చూచినా ఆ రోజు దొర కనీసం 1600 బళ్ళనైనా చూచి ఉంటాడు. అక్కడ. చుట్టుపట్ల ప్రదేశం కాలవలు త్రవ్వకానికి ఎంతైనా అనుకూలంగా ఉన్న విషయం గుర్తించాడు. ఈ 1600 బళ్ళు సుమారు 550 టన్నుల ధాన్యాన్ని ఆరోజు రేవుకు చేరవేయటానికి 6, 400 పశువులు, కనీసం 1600 మంది మనుషులు అవసరమయ్యారన్నమాట. అప్పటికి కొద్ది సంవత్సరాలకు పూర్వమే పూర్తి అయిన ధవళేశ్వరం ఆనకట్ట, కాలవల త్రవ్వకాలు గుర్తుకొచ్చాయి అతనికి. కనీసం 550 టన్నుల రాయి ప్రతిరోజూ పడవలమీద కాలవలు కట్ట

# కొండపై గోరంత దీపము

మానేపల్లి సత్యనారాయణ

కాలాన తొలి లిప్తనుండి
కణకణా మండింది వెలుతురు
వలయాల వలయాల ప్రతుకున
విధినవ్వు పకపకా వినిపించె

పారుతున్న జీవనది బాధ
పదివేల తుంగభద్రల్ని పిలిచి
ఎంతకీ వినిపించగారాని
వారాశికేసి పయనించు

ఆరిపోతుంది రావణుడి కాష్ఠం
అంతరించును అంతరంగం
అంతవరకూ అశ్రుల్ని దాచు
అప్పుడే తీరెను ఆకలి

గోడపై గడియార మదిగో
కుములు తీయ్ తొక విమషమయినా
తూర్పు బళ్ళున తెల్లవారును
తిరిగి బ్రతుకొక పరుగుతీయును

ఎప్పుడో ఒక పువ్వుపూచి
ఎక్కడో ఒక వెలుగు తోచి
కొరుకున్నట్టి బ్రతుకిది
కొండపై గోరంత దీపము

## కళింగపట్నం-కాలచక్రం

టానికి గాను రాజమహేంద్రవరంనుండి వెళ్ళేది. దీనిని కేవలం 80నుండి100 లోపుగా పని వాళ్ళు పడవలమీద చేరవేసేవారు. ఈ కళింగపట్నం రేవుకు కూడా ఒక కాలవ ఉండి ఉంటే ఈ 6, 400 పశువుల్లో ఒక్క పశువుకూడా అవసరం లేకపోయేది. 1600 లకు బదులు సుమారు పందమంది పనివాళ్లతోనే ఈ పని జరిగేది. 1600 ల బళ్లల్లో ఒక్క బండికూడా అవసరం ఉండేది కాదు. అంతేకాదు, దొర లెక్క ప్రకారం, పడవలు బళ్లకంటే రెండురెట్లు వేగంతో ప్రయాణం చేస్తాయి కాబట్టి 550 టన్నుల సరుకు రేవుకుచేర వేయటంలో మిగలగల కిమ్మత్తు 12, 800 పశువులకు, 1600 బళ్లకు అద్దెఖర్చు, 8, 000 మంది పనివాళ్లకు ఇచ్చే కూలి ఖర్చున్నూ.

ఆనకట్టలు కట్టటం, కాలవలు త్రవ్వటం అంత కష్టమయిన పనిగా తోచలేదు దొరకు. శ్రీకాకుళం నుండిగాని, లేక శ్రీకాకుళాన్ని దారిలో తగిలేటట్టుగా దగ్గర ఏ ఇతర ప్రాంతం నుండి అయినా నాగావళినుండి ఒక కాలువ. ఆనాటి ధాన్యపు వర్తకానికి కేంద్రమైన నరసన్నపేట నుండిగాని, లేక పైన ఏ అనుకూలమైన ప్రాంతంనుండి అయినా నరసన్నపేటను తగుల్తూ కళింగపట్నం. నది నుండి ఒక కాలువ, ఉత్తరంగా ఇరవై మైళ్ల దూరంలో వున్న నౌపడా నుండి మరోకాలవ తవ్వితే చాల వ్యాపారాభివృద్ధి జరగ గలదని అంచనా వేశాడు. మొదటి రెండు కాలవలకు "లాకులు" అవుసరం. ఈ కాలవలు కట్టేవరకు ఆ కటంలో అర్థంలేదని తక్షణం శ్రీకాకుళంనుండి కళింగపటణానికి పోయే దారిని వెడల్పు హెచ్చుచేసి పూర్తి మరమ్మత్తు చేసి రోజూ 400 బళ్ళు నడపటానికి తగిన పద్ధతిలో రాళ్ళు, కంకర, మట్టిపోసి బలమైన రోడ్డు వెయ్యాలని శిఫారసు చేశాడు. అంతేకాదు కళింగపట్నం రేవును అభివృద్ధి చెయ్యాలని తగిన కారణాలను, సదుపాయాలను తెలుపరుస్తూ ప్రభుత్వానికి దాఖలుచేశాడు, అది కంపెని పరిపాలనలో చరమవపరం, కాలచక్రం తిరిగింది.

"కాలచక్రం" ఈ పదాన్ని తరుచు ఉపయోగిస్తూ ఉంటాం, మన నిత్యజీవితంలో. దానిలోవున్న గాంభీర్యాన్నిగాని లేక దానిలో ఇమిడిఉన్న భీకర భావాన్ని గాని అంతగా గ్రహించి ఆ పదాన్ని వుపయోగిస్తున్నామనుకోను. అసలు మనం ఉపయోగించే పదాలలో వున్న అర్థాన్ని పూర్తిగా గ్రహించి చూచి ఉపయోగించే అలవాటు మనవాళ్లలో చాలా తక్కువ. 'కాలచక్రం" అనగానే ఏదో సాధారణ. అసాధారణ మార్పు కాదు ఇదొక పెద్ద అసాధారణ మార్పులని మనకు తట్టాలి. "కాలచక్రం" అన్న ప్రయోగంద్వారా వ్యక్తం చేద్దామనుకుంటున్న విషయమే వేరు. "కాలం అనంతం. బ్రహ్మాండాన్ని ఆక్రమించిన బహు పెద్ద విషయం. దీనిని ఒక "చక్రం"తో పోల్చటం సమంజసంగా లేదు. "చక్రం" అనగానే మన కళ్లముందుకు వచ్చే చిత్రం ఒకటుంది. బండి నడుస్తూ ఉంటుంది. చక్రం తిరుగుతూ ఉంటుంది. మీది భాగం క్రిందకు, క్రిందభాగం మీదకూ పోతూ వుంటుంది. అంటే మనకు వచ్చే అర్థం ఇది:- పేదవాళ్ళు పేదవాళ్ళలాగే. గొప్పవారు గొప్పవాళ్లలాగే. పట్నాలు పట్నాల్లాగే, పల్లెలు పల్లెల్లాగే. కష్టాలు కష్టాల్లాగే. సుఖాలు సుఖాల్లాగే ఎల్లప్పుడూ ఉండిపోవు- మారుతూ ఉంటాయి. దివారాత్రులు లాగా అని అర్థం వస్తుంది. అంటే ఈ ప్రయోగం ఒక వేదాంత భావాన్ని వ్యక్తపరుస్తున్నదిగాని విశదీకరించదల్చుకున్న విషయం సూటిగా రావటం లేదు. ఫలితం- పదంలో ఉన్న గాంభీర్యం, భీకరం పల్చబడిపోయి చప్పగా ఒక లోకోక్తిగానూ. కష్టాల్లో ఉన్న వ్యక్తిని పరామర్శ చేయటానికి అనుకూలంగా ఉపయోగపడే ఒక పర్యాయపదంగా మాత్రం మిగిలిపోయింది. శ్రీ శ్రీ ఇది గ్రహించే "రథచక్రం అన్న పదాన్ని ప్రయోగించాడేమో: ఈ పదాన్ని ఉపయోగించి భయాన్ని ఉద్వేగాన్ని చదివే వాళ్ళల్లోనూ, వినే వాళ్లల్లోను కూడా పుట్టించగలిగాడు. ఈ రథచక్రాల క్రిందగాని ప్రమాదవశాత్తు పడిపోతే ఎముకలు విరిగి పోతాయన్న భయం కల్గించాడు, "రథం" కర్రలతో చెయ్యబడిన ఒక పెద్ద బండి అనుకుందాం. దీనిని మనం- మానవులం- తయారు చెయ్యగలం, తయారు చేశాం. "కాలం" మనల్ని సృష్టించింది. కాలం అనంతం. కాలాన్ని కొలేందుకు కొలబద్ద ఏదీలేదు. సృష్టిలో ఉన్న కొలబద్దలకు అందని విపరీత విశ్వరూపం కాలం. దీని చక్రాలు శ్రీ శ్రీ గారి రథచక్రాల కన్న కోటి రెట్లు. అనేక కోట్ల రెట్లు పెద్దవి, అనేక కోట్ల రెట్లు బరువైనవి. దీని క్రింద ఎవరైనా పడితే ఎముకలు విరిగి పోవటమే కాకుండా ఆకారమే ఐపు లేకుండా పోతుంది. పచ్చడయిపోతుంది. కన్పించకుండానే కూడా పోవచ్చునన్న భీతి భావం కలగాలి. మహంజాదారో, హరప్పా, తక్షశిల, నలంద. అమరావతి, హంపి వంటి మహా నగరాలు, గుప్త, నంద. మొగలాయి. శాతవాహనులు వంటి మహా వంశాలు ఈ "కాలచక్రం" పరుగులోని కాజుయాల్టి(Casualty) కేసులే. ఈ చక్రం క్రిందపడ్డ ప్రతి వస్తువూ శిధిలం కావల్సిందే. పునరుద్ధరణకుగాని, పునర్జన్మకుగాని తావుండదు. చక్రం గమనం యథా ప్రకారం పూర్తి పొందాతొ వెనక చూపు లేకుండా ముందుకు సాగిపోతూ ఉంటుంది. క్రిందపడ్డ పట్నాలు, సుఖాలు. ఐశ్వర్యాలు, సమాధులు కాబడి గతించిన చరిత్రలోని అధ్యాయాలుగాను, హిస్టరీ పుస్తకాల్లో అందరుచైను చెయ్యబడ్డ స్కూలు పరీక్షల ఇంపార్టెంటు పాయింట్లుగాను, సినిమాలలో పాటలుగాను మాత్రం మిగిలిపోతాయి,

విజయనగరంలాగా ఒక మహా సామ్రాజ్యానికి ముఖ్యనగరంగా ఎన్నడూ ఉండలేదు

## భిక్ష

1939లో రవీంద్రనాథ్ ఠాగూర్‌కి జబ్బు చేసింది. డాక్టర్లు ఎంత విశ్రాంతి తీసుకోమన్నా ఆయన వినేవారు కాదు. గాంధీగార్ని పిలిపించారు. గాంధీ వచ్చి "మీరు భోజనం చేసిన తరువాత ఒక్క గంటైనా విశ్రాంతి తీసుకోవాలి. నాకీ భిక్ష ప్రసాదించండి" అని ప్రాధేయపడ్డారు.

గురుదేవులు గాంధీ మాట తీసేయలేక విశ్రాంతి తీసుకోటం మొదలెట్టారు. ఒకనాడు ఆచార్య క్షితి మోహన సేన్ గురుదేవుల్ని కలుసుకోడానికి సరిగ్గా విశ్రాంతి సమయంలోనే వచ్చారు. లోపలికి వచ్చి. "తలుపులన్నీ మూసుకొని పడుకున్నారేమిటి గురుదేవులూ?" అంటూ ప్రశ్నించారు సేన్.

గురుదేవులు శాంతంగా, "గాంధీజీకి భిక్ష ప్రసాదిస్తున్నాను దాదా!" అన్నారు.

## హింస

గురుదేవులు విధుశేఖర శాస్త్రి యింట కూర్చున్నారు. వివిధ రకాల విమర్శనా సాహిత్యం మీద చర్చ జరుగుతోంది. హఠాత్తుగా గురుదేవులు "శాస్త్రి గారూ, మీరిన్నాళ్ళ నుండి బౌద్ధ శాస్త్రాధ్యయనం చేస్తున్నారు కాని. మీ హింసా ప్రవృత్తి పోలేదండీ" అన్నారు.

శాస్త్రిగార్కి మతిపోయినట్లయింది. అందరూ ఆశ్చర్యపోయారు. ఏమిటిలా అంటున్నారని.


నీటుగావున్న గెడ్డాన్ని, మొహాన్ని చూపిస్తూ, పెరగనివ్వండి. మరీ అంత హింసా ప్రయోగం చేయకండి అన్నారు గురుదేవులు శాస్త్రిగార్ని వుద్దేశించి.

మరుక్షణంలో సభంతా నవ్వులలో మునిగిపోయింది.

# గాథావళి-27

## గ్లాక్సో బేబి

ఆఖరి రోజులలో గురుదేవులు బలహీనంగావుండేవారు. వైద్యులు "గ్లాక్సో" త్రాగమన్నారు. "అయితే నేను గ్లాక్సో బేబీని అయ్యానన్నమాట" అనే వారాయన మరీ బలహీనంగా వున్నారేమో. అరగదని రెండు నెలల పిల్లకి ఎంతకలుపు



తారో అంతా కలిపి త్రాగించేవారు. క్రమంగా డోసు పెంచేవారు.

కొన్ని నెలలు గడిచాక నర్సులతో గురుదేవులు "నే నెన్ని నెలల పిల్లాడినమ్మా యిప్పుడు?" అన్నారు.

## ప్రసవం

గురుదేవులు రైల్లో. క్షితి మోహన్ సేన్‌తో ప్రయాణం చేస్తున్నారు. ఆయన మూడ్ చూస్తే కావ్య రచన చేసేటట్లు వున్నారు. గమనించి సేన్ బాత్‌రూమ్‌లో దూరారు. ఆయన బయటకి వచ్చేసరికి "దాదా! ఎక్కడికి వెళ్ళారు? చూడండి ఈ కావ్యం ప్రసవించాను" అంటూ చేతికి కాగితాలిచ్చారు.

సేన్ నవ్వుతూ "ప్రసవ సమయంలో పురుషులుండ కూడదుకదా" అన్నారు.

## శాంతినికేతన్ అనే హొటల్

గురుదేవులు "శాంతినికేతన్" స్థాపించిన కొద్దిరోజులకి మలయా వెళ్ళారు. విద్యాలయ ఆశయాల గురించి వల్గురికి చెప్పటం సమంజసంగా ఉంటుందని తోచింది. పంజాబీ దుబాసీ ఒకతను సహాయం చేస్తానన్నారు. మొదటిరోజు సభలో జరిగిన విశేషానికి, రవీంద్రబాబు ఆ దుబాసీకి నమస్కారం పెట్టి వదలించుకున్నారు. రవీంద్రబాబు సభలో "భారతదేశ సభ్యతా సంస్కృతుల ద్వారా మిగతా ప్రపంచానికి ఎంతో సంప్రాప్తించింది. మీనుండి కూడా భారతదేశం చాల గ్రహించవలసి వుంది. ఈ వుద్దేశంతో విభిన్న సంస్కృతుల సంగమంగా శాంతి నికేతన్ స్థాపించాను. మీ సహాయం ఎంతో అవసరం." అని చెప్పారు.

ఆ దుబాసీ చైనా భాషలో పై విషయాన్ని అనువదించిన తర్వాత డబ్బులు. నోట్లు వర్షించాయి. గురుదేవులకి విషయమేమిటో అంతుపటలేదు. ఆశ్చర్యపోయారు. అనువాదకుడు "ప్రాచీనభారతదేశ సంపదవల్ల ప్రపంచం అంతా లబ్ధిపొందింది, మేము అందుకుబదులుగా మీ ధనం కోరుతున్నాము. అదే ఉద్దేశంతో నేను కలకత్తాలో శాంతినికేతన్ అనే హోటల్‌ని స్థాపించాను. మీరు అక్కడికి వస్తే బస చేయవచ్చు. ఈ హోటల్ అభివృద్ధి చెందాలి. అందుకని. మీ దగ్గర నుంచి ఎంతపడితే అంత దానం స్వీకరించడానికి వచ్చాను. అని అనువదించాడట.

"వ్యాసుడు"

సరే, భూ భ్రమణవేగం తగ్గిందంటే భూమి తనకున్న శక్తిని కొంతవరకూ కోల్పోయిందని అర్థం. "చంద్రుడు-భూమి ఒక విడదీయరాని కుటుంబం (Closed system) అనుకుంటే ఈ విధంగా భూమి నష్టపోయిన శక్తి (శక్తికి నశింపులేదు కనుక) ఈ కుటుంబాన్ని దాటిపోవడానికి వీలులేదు. అయితే, ఈ శక్తి మైనట్లు?

భూమికీ, సముద్రపుపాడుగుకీ మధ్య ఏర్పడిన ఘర్షణకి కొంత వేడిమి పుడుతుంది భూమి కోల్పోయిన శక్తిలో బహు స్వల్పభాగం ఈ విధంగా ఉష్ణశక్తిగా మారుతోంది, మిగిలినదంతా చంద్రుణ్ని భూమినుంచి పైకెత్తడానికి (దూరం చేయడానికి) ఉపయోగపడుతోంది. అంటే చంద్రుడు భూమినుంచి జరిగి క్రమక్రమంగా దూరమైపోతాడు దానితోపాటు చంద్రుడు భూమి చుట్టూ తిరిగి కాలం (అదే చాంద్రమానం) కూడా అంతకంతకు దీర్ఘమైపోతుంది. ప్రస్తుతం ఏడాదికి ఐదు అంగుళాల చొప్పున చంద్రుడు భూమి నుంచి దూరం అవుతున్నాడు. ఈ మార్పు చాలా స్వల్పమే. అయినప్పటికీ ఈ విధంగా అనేక వందలకోట్ల సంవత్సరాల నుంచి జరుగుతూ ఉండడంచేత చంద్రుడు పుట్టిన తొలి రోజులకూ ఇప్పటికీ పరిస్థితులలో గుర్తు పట్టలేనన్ని మార్పులు వచ్చేశాయి. ●